RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032 ప్రత్యక్ష ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 70 పేజీలు: 08 సోమవారం 25 ఆగస్టు 2025



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 25 ఆగస్టు 2025



# దేవుడు గొప్ప డిజైనర్.

## ప్రకృతి ఉత్తమ గురువు

పజా గొంతుక డెస్క్ దేవుడు గొప్ప డిజైనర్..ప్రకృతి ఉత్తమ గురువని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని వెల్లడించారు. ఆదివారం జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయోడిజైన్ ఉపయోగించి వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణల సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. లైఫ్ సైన్సెస్‌లో, వైద్యంలో, ప్రకృతి ఉత్తమ గురువని సీఎం పేర్కొన్నారు. మానవులు కృత్రిమ మెదడును సృష్టించడానికి సహజ మెదడును ఉపయోగించారని సీఎం తెలిపారు.

# డబుల్ ఇంజన్ సర్కారు గెలుపు లక్ష్యంగా....

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటే లక్ష్యంగా పార్టీ సోషల్ మీడియా పని చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, పార్టీ సోషల్ మీడియా జాతీయ కన్వీనర్ ప్రేమ్ శుక్లా అన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి స్థానిక సంస్థల ఎన్నికలే తొలిమెట్టు అని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని కోరారు.



# పింఛన్లు పెంచకుంటే తేల్చుకుంటాం



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచకపోతే తాడోపేడో తేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పింఛన్ల పెంపు కోసం సెప్టెంబర్9న హైదరాబాద్‌లో మహాసభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పింఛన్లు పెంచకపోవడం సిగ్గుచేటన్నారు. కొత్తగా 10 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, రాష్ట్రంలో 60 లక్షల పేద కుటుంబాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పింఛన్లు పెంచడం జరిగిందని, వారిని చూసి నేర్చుకోవాలని చురకలంటించారు



## వ్యవస్థలను నియంత్రిస్తే ప్రభుత్వం సహించదు

ప్రజా గొంతుక డెస్క్ సినిమా పెద్దలు, సీఎం మధ్య ఇండస్ట్రీకి సంబంధించిన చాలా విషయాలు చర్చకు వచ్చాయి. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆసక్తికర కామెంట్స్ చేశారు. చిత్ర పరిశ్రమలో వ్యవస్థలను కొందరు నియంత్రించాలనుకుంటే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. పరిశ్రమలో పని వాతావరణం బాగా ఉండాలని, సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడతానని, ప్రభుత్వం నుంచి చిత్ర పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# బీసీలకు అవకాశం ఇస్తాం

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే హరీశ్ మాట్లాడుతూ.. బీసీలకు టికెట్ల విషయంలో కాంగ్రెస్ ఇప్పుడు మాటలు చెబుతోందని, గత పంచాయతీ రాజ్ ఎన్నికల్లోనే బీసీలకు 41 శాతం టికెట్లు ఇచ్చి కేసీఆర్ బీసీల పక్షపాతిగా నిలిచారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎందరో గొప్ప పోరాట యోధుల చరిత్ర మరుగున పడిందని, తమ హయాంలోనే పాపన్నగౌడ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చామని చెప్పారు. లండన్ విక్టోరియా మ్యూజియంలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని పెట్టి బ్రిటన్ దేశం గౌరవించింది.. కానీ, మన పాలకులు గుర్తించకపోవడం బాధాకరమని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గౌడ కులస్తులకు మద్యం దుకాణాల కేటాయింపుల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు





## రేషన్ కార్డులకు రంగం సిద్ధం

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో తొలిసారి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం నుంచి జిల్లాల్లో విడతల వారీగా ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.మొత్తం నాలుగు విడతల్లో రేషన్ కార్డుల జారీని పూర్తి చేస్తారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా పనిచేసే ఈ స్మార్ట్ రేషన్ కార్డుల జారీతో అక్రమాలకు చెక్ పడనుంది.

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ చేశారు. తన పాలనను రెఫరెండంగా ఉపఎన్నికలకు వెళ్లేదమ్ము రేవంత్‌కు ఉందా? అని ప్రశ్నించారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి గెలవాలి'అని డిమాండ్ చేశారుకాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కేసీఆర్ మీద, ఇంకోరోజు తన మీద కేసులంటూ రేవంత్ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# సురవరం సుధాకర్ రెడ్డి మరణం సి పి ఐ పార్టీ కి తీరని లోటు

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 24 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ పెగడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సురవరం సుధాకర్ రెడ్డి గారికి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ..సుధాకర్ రెడ్డి గారు 1942 మార్చి 25న మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రవుపల్లి గ్రామంలో జన్మించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి చరిత్రలో పట్టభద్రులయ్యారు. విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ వంటి విద్యార్థి యువజన సంఘాలలో పనిచేశారు. 1998, 2004 ఎన్నికలలో నల్గొండ నియోజకవర్గం నుండి రెండుసార్లు లోక్ సభకు ఎన్నికయ్యారు. 2012 నుండి 2019 వరకు సి పి ఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మీరు లేని లోటు సిపిఐ పార్టీకి తీరని లోటు. కార్మికులు, రైతులు, వెనుకబడిన వర్గాల సమస్యలపై తనదైన శైలిలో గళం విప్పారు. ప్రముఖ మార్క్సిస్ట్ లెనినిస్ట్ మేధావిగా దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. కార్మిక కర్షక పీడిత జనావళి కోసం ఆయన త్యాగాలు వెలకట్టలేనివి. ఈ కార్యక్రమంలో సి పి ఐ. మండల కార్యదర్శి శనిగారపు ప్రవీణ్ సి పి ఐ. మండల సహాయ కార్యదర్శి రాచర్ల సురేష్. జుట్టు శేఖర్, మ్యాక చంద్రయ్య, మల్లారపు అంజయ్య, కొత్తూరి చంద్రశేఖర్, గుడివందుల అరుణ్ కుమార్, మల్లారపు సురేష్, దుమాల రమేష్, మల్యాల అంజయ్య, దీకొండ రవి, ఈరెల్లి రాయమల్లు, ఆవుల కనకయ్య, గుడివందుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతుల పంపిణిలో రామకోటి రామరాజు కృషి అమోఘమన్న ఎమ్మెల్సీ

గజ్వేల్ ఆగస్టు 25 ( ప్రజా గొంతుక ) వినాయక చవితి పండగకు మట్టి గణపతులనే వాడాలని గత 21 సంవత్సరాలనుండి ప్రచారాన్ని నిర్వహించి గణపతులను అందజేస్తున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. ఆదివారం మట్టి గణపతులకు సంబందించిన కరపత్రాలను ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సి వంటేరు యాదవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ... ప్లాస్టరప్ ప్యారీస్ గణపతుల వల్ల జీవరాసులకు హాని కల్గుతుందన్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గత 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను భక్తులకు అందించడం అన్నది అయన అపారమైన భక్తి అమోఘం అన్నారు. గజ్వేల్ లో ఎవరు పంపిణి చేయని సమయంలోనే రామకోటి రామరాజు పంపిణి చేశారన్నారు. మొదటిగా నాడు 20 గణపతుల నుండి మొదలు కొని నేడు 2000 మట్టి గణపతులను అందిస్తున్నాడంటే ఆయన నిస్వార్థ రామభక్తి అభినందనీయమని మాటలకు అందనిదన్నారు. రాముని కోసమే జీవితాన్ని అంకితం చేసి నేడు మరో రామదాసుగా ప్రజలు నాలుకల్లో నిలిచారన్నారు. 500కోట్ల రామనామాలను పూర్తి చేయించి 1000కోట్లకు శ్రీకారం చుట్టడం భక్తి రంగానికే గర్వకారణం అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ భగవంతుని సేవలో ప్రతిరోజు గడపడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే అతని తపన ఆరాటం 21 సంవత్సరాలనుండి మట్టి విగ్రహాల పంపిణిలో కనబడుతుందన్నారు. సామాజిక సామరస్యత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ... ఎన్నో ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తుల్లో చైతన్యాన్ని తీసుకురావడం రామకోటి రామరాజు మాత్రమే సాధ్యం అన్నారు. మట్టి విగ్రహాలను 21 సంవత్సరాలనుండి ఉచితంగా పంపిణి చేయడం అన్నది రామ భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కనకాచారి, రాళ్లబండి లక్ష్మణ్ చారి, నిమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ఈదునూరి విష్ణువర్ధన్ పై కేసు నమోదు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామానికి చెందిన ఈ దునూరి విష్ణువర్ధన్ బబ్లు గతంలో హైదరాబాదులో గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడ్డాడు , జైలు జీవితం గడిపి బయటికి వచ్చాడు 2024 సం లో కూడా ఒక వ్యక్తిని కొట్టిన కేసులో అతనిపై కేసు నమోదు అయింది అనంతరం 20.08.2025 రోజున నెక్కొండ గ్రామంలోని తెలంగాణ తల్లి సెంటర్ వద్ద ఒక వ్యక్తితో అకారణంగా గొడవపడి, కొట్టిన విషయంలో విష్ణువర్ధన్ పై కేసు నమోదు, చేశామని , అంతేకాకుండా అతను తరచుగా గ్రామంలో వచ్చి పోయే వారిని ఇబ్బందులు పెడుతూ, గొడవలు పడుతుండటంతో అతని పై మరొక ఫిర్యాదు రావడంతో ఈ రోజు కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు



# మేడ్చల్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయము ప్రారంభింభం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక ) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధి మేడ్చల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, భూపతి రెడ్డి లతో పాటు టీపీసీసీ సభ్యులు,జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ జనహిత పాదయాత్ర ద్వారా పార్టీ నాయకులు,కార్యకర్తలలో బలమైన విశ్వాసం పెరిగిందన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన,ప్రభుత్వ సంక్షేమా పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గం, బ్లాక్, మున్సిపాలిటీ,మండలం, డివిజన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ చిలుముల కిషన్ రెడ్డి 6 వర్ధంతి.

హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ప్రముఖులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24: మెదక్ జిల్లా. మండలం, కొడిపల్లిలో కామ్రేడ్ నాయకులు చిలుముల సువాసిని రెడ్డి చిలుముల శేష సాయి రెడ్డి వారి తండ్రి కీర్తిశేషులు చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది. అలాగే కొడిపల్లిలో భవన కార్మికులకు బోర్ వేయించడం జరిగింది. చిలిపిచేడ్ మండల గౌతాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చిరస్థాయిగా ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను డొనేట్ చేయడం కీర్తిశేషులు కిషన్ రెడ్డి గారి జ్ఞాపకార్థం చిరస్థాయిగా ఉండే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, వైయస్సార్సీపి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,శివంపేట మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి జంగం వెంకటేష్,బండారి నగేష్, పెద్ద నరసన్న, బండారి సాయి కిరణ్, కుమ్మరి నాగరాజు, పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. మరియు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.






# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ ఆదర్శ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపాకటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూలముల గోపాల్, ప్రధాన కార్యదర్శి టీ.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి కె . సాగర్ రావు, సభ్యులు కృష్ణ, చారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, శేషా చారి, నగేష్, శివ నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి కోసం"నటన"రాజన్ యాత్ర..

అధికారంలో ఉన్నారా ప్రతి పక్షంలో ఉన్నారా?బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ధ్వజం ప్రజా గొంతుక/మల్యాల మల్యాల:చొప్పదండి నియోజకవర్గంలో ప్రజాహిత యాత్ర పేరిట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చేస్తున్న యాత్ర కేవలం నటన కోసం మాత్రమే అన్నట్లుగా ఉందని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదా లేదా ప్రతిపక్షంలో ఉన్నదా అని తెలంగాణ ప్రజలు అయోమయంలో ఉన్నారని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం విమర్శించారు. మల్యాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో మరియు దేశంలోని ఇరవై రాష్ట్రాల పైచిలుకు బీజేపీ అధికారంలో ఉంటే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలో ఉందనుకొని ఊహించి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నట రాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ప్రజాహిత యాత్ర అని కాకుండా ఆరు గ్యారంటీలు 420 హామీలతో అధికారంలో వచ్చి



అమలు చేయనందుకు ప్రజలు క్షమించాలి అనే పేరుతో యాత్ర చేపడితే బాగుండేదని అన్నారు. మహిళకు తులం బంగారం నెల నెల 2500 వందలు అయిదు వందలకే సిలిండర్ అని మహిళలను మోసం చేసినందుకు మహిళల పక్షాన మీనాక్షి నటరాజన్ తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు యూరియాను నల్ల బజార్ కు తరలిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తూ కేంద్రాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని రైతులు ప్రజాహిత యాత్రలో మండి పడుతున్నారని పేర్కొన్నారు. యూరియా కోసం,రెండు లక్షల రుణమాఫీ కోసం రైతులు కాంగ్రెస్ నాయకులను ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారని అన్నారు.



# స్వర్గీయ చిలుముల కిషన్ రెడ్డి వర్ధంతి.

నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24:మెదక్ జిల్లా. చిలుముల కిషన్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా వారి యొక్క స్వగృహం నందు వారి యొక్క చిత్రపటానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి మరియు సీకేర్ యువసేన సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల కిషన్ రెడ్డి సతీమణి సువాసిని రెడ్డి, వారి కుమారుడు శేష సాయి రెడ్డి, విక్కీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 25 ఆగస్టు 2025

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24 : మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామ వాస్తవ్యులు పుట్ట మహేందర్ విద్యావేత్త పీజీ, బిఎడ్, విద్యాభ్యాసం పూర్తి చేసి, గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతో తన సొంత నిధులతో గ్రామానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను తన సొంత నిధులతో చేపట్టడం జరిగింది వారి తండ్రిగారి జ్ఞాపకార్థం పుట్టా వెంకటయ్య వాటర్ ట్యాంకర్ ట్యాంకర్ ద్వారా ఉచితంగా నీటిని అందించడం, సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి గ్రామ ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమం, గ్రామ యువకులకు ఆటల పోటీలు నిర్వహించే క్రీడారంగాని ప్రోత్సహించడం, కాన్సన్ కెమికల్ కంపెనీ పెండింగ్ గీతాలను గ్రామ వర్కర్లకు ఇప్పించడానికి



తనవంతు కృషి, డంపింగ్ యార్డ్ వద్దకు కల్వర్టు నిర్మాణం, గ్రామ బోనాల ఏర్పాటుకు సొంత నిధులతో ఏర్పాట్లు, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు రావడానికి కృషి, గ్రామస్తులకు శుభకార్యాలకు ఉచిత సౌకర్యం ఏర్పాటు, కరోనా సమయంలో గ్రామస్తులకు నిత్యవసరాల సరుకులు, మాస్కులు, స్వగ్రామాలకు కరోనా సమయంలో వెళ్లే ప్రజానీకానికి అన్నదానాన్ని ఏర్పాటు చేయడం, పోతారం ప్రేమలీల ద్వారా గత నాలుగు సంవత్సరాల నుండి క్రీడాకారులను ప్రోత్సహించి ఆటలను నిర్వహించడం, గ్రామ అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం సందర్భంగా గ్రామస్తులకు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం, విద్యా సంస్థకు అధిపతిగా ఉండే విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకై ఫీజులో రాయితీ కల్పించడం, ఐకెపి నిర్వహణలో కీలక పాత్ర పోషించి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి కి ద్వారా ఎగుమతి చేయడం, గ్రామ ప్రజల కోసం అనునిత్యం పరితపిస్తూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజా శ్రేయస్సు ముఖ్యంగా పనిచేస్తున్న నాయకుడిగా గ్రామంలో గుర్తింపు పొందడం పుట్టా మహేందర్ సాధ్యమని చెప్పవచ్చు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దేవుని దీవెనలతో ప్రజల ఆశీస్సులతో, గ్రామ సర్పంచిగా పోటీ చేయడానికి ఆసక్తి కనబరచడం పదవున్నా లేకున్నా గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని పత్రికా ప్రకటనలో తెలపడం జరిగింది. బీసీ అభ్యర్థి సర్పంచిగా అవకాశం వస్తే తప్పకుండా పోటీ చేస్తానని పత్రికా ప్రకటనలో పుట్ట మహేందర్ తెలపడం జరిగింది

# విశ్వకర్మ కాలనిలో మల్లారెడ్డి నారాయణ వారిఉచిత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 వాతావరణ ప్రభావం దృష్ట్యా సీజనల్ వ్యాదుల ప్రబలకుండా విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ నందు ఆదివారం



ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ క్యాంపు లో 60 మంది చిన్నపిల్లలు150 మంది పెద్దవాళ్ళు మొత్తం దాదాపుగా 210 మందికి బీపీ, షుగర్ , ఎత్తు, టెంపరేచర్,బరువు ఆడవారికి ఎగ్జామినేషన్ చెకప్ చేసి వారికి తగిన మందులు ఉచితంగా పంపిణి చేసారు.అవసరం అయిన ఫ్యామిలీ వారికి ఉచితముగా హెల్త్ కార్డు ఇచ్చి దాని ద్వారా ట్రీట్మెంట్, ఆపరేషన్లు కూడా ఉచితముగా చేస్తాం అని డాక్టర్ల బృందం తెలిపారు. ఈ క్యాంపు కార్యక్రమంలో స్త్రీ సంబంధిత వ్యాధుల డాక్టర్ల బృందం,చిన్న పిల్లల డాక్టర్ల బృందం క్యాంప్ ఆర్గనైజర్లు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది విశ్వకర్మ కాలనీ నాయకులు , యువకులు కాలనీవాసులు అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24: (చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని గట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ కీర్తిశేషులు బొల్లె పాక రవీందర్ మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన గట్టుపల్లి గ్రామం చేరుకొని రవీందర్ పార్టీవదేహానికి పూలమాలవేసి రవీందర్ లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు... బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...



# యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు.

పోలీసుల పర్యవేక్షణలో రైతులకు యూరియా అందజేత. సహకార సంఘం ముందు రోడ్డుపై కేటాయించిన సునీత లక్ష్మారెడ్డి. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దా రైతన్నలు యూరియా కోసం బారులు తీరారు. ఆదివారం యూరియా లారీ రావడంతో విషయం తెలుసుకున్న మండలంలోని రైతన్నలు పెద్ద ఎత్తున సహకార సంఘం వద్దకు చేరుకొని పెద్ద సంఖ్యల్లో క్యూలైన్లో నిలబడ్డారు. పోలీసుల పర్యవేక్షణలో ఒకరికి ఒక బస్తా యూరియా మాత్రమే ఇవ్వడంతో, కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి యూరియా కోసం నిల్చున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి లక్ష్మారెడ్డి ప్రధాన రోడ్డుపై కేటాయించి నిరసన తెలిపారు. రైతులకు సరిపడా యూరియాని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.రైతన్నలు సరిపడ యూరియా ప్రభుత్వం సకాలంలో సరిపడా యూరియా అందించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సమస్త మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గూడూరు యాద గౌడ్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని వసతులతో డబుల్ బెడ్ రూమ్


## ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తాం

–బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గాజులరామారం ఆగస్టు 24 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ రాజీవ్ గృహకల్ప ఇళ్ల సముదాయ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి రాజీవ్ గృహకల్ప సముదాయంలో ప్రార్థనా మందిరాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే అనేక సౌకర్యాలను కల్పించామని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను అభివృద్ధి పరుస్తామని అన్నారు. అనంతరం ప్రార్థనా మందిరాల నిర్మాణానికి అనువైన స్థలాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల అసోసియేషన్ సభ్యులు షేక్ సాజిద్, వేణు సాదుల, నాయుడు, ఖయూమ్, రెహమాన్, మోహన్ రెడ్డి, అంజద్, కృష్ణ, మున్నా, షఫీ, ప్రమీల, లక్ష్మి, చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# టేకులపల్లి మండల పీ.డి.ఎస్.యు నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో జరిగిన టేకులపల్లి మండలం పిడిఎస్యు 23వఈ మహాసభలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, మండలంలోని, విద్యా సంస్థలలో ఉన్న సమస్యలపై నూతన కార్యాచరణ తో పలు తీర్మానాలను ఈ మహాసభ ఆమోదించిందని జిల్లా కార్యదర్శి జె గణేష్ తెలిపారు.మండల నూతన కమిటీ అధ్యక్షురాలు జి.రాజేశ్వరి.ఉపాధ్యక్షురాలు బి.ఉష ప్రధాన కార్యదర్శి ఎ.లోకేష్ సహయ కార్యదర్శి. ఉపేందర్ కోశాధికారి: బి.దీపిక సభ్యులు గా కిరణ్.వి.తీలక్.దిలీప్.అజయ్ మొత్తం 9 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి జె.గణేష్ తెలిపారు.



# ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

ప్రజా గొంతుక /హైదరాబాద్ /ఆగస్టు/ 24 రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర – విజయలక్ష్మీ పుణ్య దంపతులు తమ కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,కోడలు అనీల తదితరులతో కలిసి చిన్నారి అంబటి ఆరాధ్య గౌరీని ఆశీర్వదించారు.డాక్టర్ గాయత్రి–రామ్ దంపతుల కుమార్తె ఆరాధ్య గౌరీ బారసాల వేడుక ఆదివారం ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటరులో కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల ఆశీస్సుల మధ్య ఘనంగా జరిగింది.డాక్టర్ గాయత్రి ఎంపీ రవిచంద్ర–విజయలక్ష్మీల కోడలు అనీలకు స్వయానా చెల్లెలు.ఆరాధ్య గౌరీ బారసాల సందర్భంగా ఆమె తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల హర్షధ్వానాల మధ్య కేక్ కట్ చేశారు.చిన్నారి ఆరాధ్య గౌరీని తాత–నాయనమ్మ రవిచంద్ర–విజయలక్ష్మీ,మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని,అమ్మమ్మ రేవతి పద్మ,పెద్దమ్మ అనీల తదితరులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు డాక్టర్ గాయత్రి–రామ్ దంపతులకు రవిచంద్ర–విజయలక్ష్మీ, డాక్టర్ గంగాభవానిలు కేక్ తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




# గ్రంథాలయ చైర్మన్ వీరబాబును, శాలువాతో సత్కరించిన,

ఖమ్మం జిల్లా,బీసీ సంఘం, అధ్యక్షులు నారాయణవరం శ్రీనివాస్ :సత్తుపల్లి ఆగస్టు 24, ప్రజా గొంతుక న్యూస్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు. సత్తుపల్లిలోని బీసీ సంఘ కార్యాలయంలో బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రంథాలయం చైర్మన్ ఎన్నిక తరువాత తొలిసారిగా తన సంఘ కార్యాలయానికి వచ్చినందుకు శ్రీనివాస్ వారి కమిటీ సభ్యులతో కలిసి గ్రంధాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబును శాలువాతో సత్కరించారు.అనంతరం ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారిరువురూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు ముఖ్య భూమిక పోషించారని గత బి ఆర్ యస్ ప్రభుత్వం బీసీ సమాజాన్ని మోసం చేసి బీసీ నాయకత్వాన్ని అణిచివేసిందని దానితో తిరగబడ్డ తెలంగాణ బీసీ సమాజం బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసిందని వారు తెలిపారు గత ఎన్నికలలో నారాయణవరపు శ్రీనివాస్ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘలు కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేశాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయం చెర్మన్ పసుపు లేటి వీరబాబు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీసీ ల పట్ల 42% రిజర్వేషన్ కోసం చేస్తున్న పోరాటాని బీసీ సమాజం మరిచిపోదు అని దానితో పాటుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు లో కీలకం గా పనిచేసిన బీసీ నాయకత్వనికి ప్రధానిత కల్పించాల్సిన బాధిత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఉంది అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, యువజన సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, మోతె సుధాకర్, దుస్సా వెంకటేశ్వర్లు, తిన్నవల్లి రంగారావు,నాంచారి, గౌతమ్ తో పాటుగా వివిధసంఘాల నాయకులుఉన్నారు.

# దేవాదాయ కమిటీ అధ్యక్షునిగా కరన్ కోట్. మల్లికార్జున్ ఏకగ్రీవం

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షునిగా.. కరన్ కోట్ మల్లికార్జున్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన అధ్యక్షునిగా కరన్ కోట్ మల్లికార్జున్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ



వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో పెద్దల సమక్షంలో... ప్రధాన కార్యదర్శిగా ఆవుల అశోక్, కోశాధికారిగా బస్వ యాదయ్య గౌడ్ ని నియమించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాజీ వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు యువకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. కరన్ కోట్ మల్లికార్జున్,.... మాట్లాడుతూ... దేవాలయానికి సేవ చేసే అదృష్టాన్ని కలిగించినందుకు గ్రామ పెద్దలకు యువకులకు మాజీ సర్పంచులకు మాజీ ఎంపిటిసి లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు

సోమవారం 25 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలోశ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నూతన కమిటీ ఎన్నిక.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడ ఎస్సీ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా ఊరు పక్క కృష్ణ, ఉపాధ్యక్షుడు నారపాక సైదులు,ప్రధాన కార్యదర్శిగా లపంగి యాదయ్య ఉపకారదర్శక గ్యార యాదయ్య, కోశాధికారిగా లపంగి రాములు,కార్యవర్గ సభ్యులుగా లింగయ్య, నరసింహ ,వెంకటేశ్వర్లు ,ముత్తయ్య, సంజీవ, సంపత్ ,యాదగిరి శివన్నగూడ ఎస్సీ కాలనీ గ్రామ పెద్దమనుషులు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.





## విద్యార్థులు తాగే నీళ్లలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయులను

### శాశ్వతంగా తొలగించి కఠినంగా శిక్షించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట భూపాలపల్లి జిల్లా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులతో పాటు వంట మనిషి కలిసి పురుగుల మందు(మోనోక్రోటోఫాస్) ను విద్యార్థులు త్రాగే మంచి నీళ్లలో కలిపడంతో ఆ నీళ్లను తాగిన 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో భూపాలపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన వారిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్, ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్ లు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. అనంతరం జరిగిన సంఘటన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో పురుగుల మందు(మోనోక్రోటోఫాస్) ను కలపడంతో ఆ నీటిని త్రాగి అస్వస్థతకు గురయ్యామని విద్యార్థులు తెలిపారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకోవాలనే ఉద్దేశంతో వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలకు పంపిస్తే అక్కడ పనిచేసే ఉద్యోగులు వారి పంతాలకు అభం శుభం తెలియని అమాయకపు విద్యార్థుల ప్రాణాలను సైతం తీయడానికి ఒడి గట్టిన ఉద్యోగులను సస్పెండ్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని ప్రభుత్వ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి కఠినంగా శిక్షించాలని ద్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్, వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, మేరుగు శంకర్ లింగం, బానోతు నరేష్, గంట రాజయ్య, కొర్రి శ్రీనివాస్, నాంపల్లి కుమార్, సంకె మధుకర్, కారెంగుల బాబురావు, గడ్డం రాజు లు పాల్గొన్నారు.

## స్వసక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం సున్నం గుంపు గ్రామంలోని ముత్యాలమ్మ జాయింట్ లియబిలిటి గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల తినుబండారాల పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులలో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి నిత్యవసరాలకు వాడుకొనడమే కాక సహజంగా దొరికే ఇప్పపృతో మంచి ఆరోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్నరని, ఇప్పపువ్వతో మంచి సహజ గుణాలు కలిగిన డ్రై ఫ్రూట్స్ మిక్స్ చేసి ఇప్పపువ్వ లడ్డులు, బర్ఫీ, చాక్లెట్లు మరియు ఔషధ గుణాలు కలిగిన వనమూలికలతో వివిధ రకాల కారంపొడి పచ్చళ్ళు తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటున్నారని అన్నారు. వీరు తయారు చేసే ప్రతి తినుబండారాలు నాణ్యతగా ఉంటూ పిల్లలకు పెద్దలకు వారి అభిరుచికి తగ్గట్లు మంచి రుచికరంగా తయారు చేస్తున్నారని, ఈ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వశక్తితో తయారు చేసుకొని జీవనోపాధి కల్పించుకుంటున్నారని అన్నారు.ఈ మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాల ప్రొడక్ట్స్ మరియు బ్రాండింగ్, ప్యాకింగ్ విషయంలో మహిళలకు చేయూత అందించడానికి ఐటిడిఏ మరియు ఐటిసి ద్వారా సపోర్ట్ చేయడానికి ఒక నాలుగు సంఘాలను గుర్తించామని వారు తయారు చేసే వస్తువులను పరిశీలించిన తర్వాత వారి చిన్న తరహా పరిశ్రమలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని అన్నారు.గ్రామాలలో నివసించే కుటుంబాలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు వీరు తయారు చేసే ప్రతి వస్తువు ఆరోగ్యానికి మరియు నాణ్యతగా రుచికి తగ్గట్లు ఉన్నందున అందరూ కొనుగోలు చేసి ఈ పరిశ్రమలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి మీ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐ టి సి మేనేజర్ చంగల్ రావు, ప్యాకింగ్ మరియు డిజైనింగ్ కోఆర్డినేటర్ బేగ్, మహిళా సభ్యులు సమ్మక్కమునెమ్మ, శ్రీదేవి, రమాదేవి, శిరీష, ఈశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.ముందుగా చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల తో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.ఉంజుపల్లి వసతి గృహంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు.బోదనెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చింతగుప్ప జీపీఎస్ పాఠశాల ను సందర్శించారు.





## రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) (చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో బజాజ్ షోరూం దగ్గర రైస్ డయాగ్నొస్టిక్ కార్డియాక్ %ఽ% ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు.సబితా ఇంద్రారెడ్డి. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## ఆర్చి ముక్క ద్వారమును ప్రారంభించిన.. మాజీ మంత్రి

యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారంను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఆర్కే పురం డివిజన్ లో అల్మాపురి ఎక్స్ రోడ్, శ్రీకృష్ణ ఆలయం ప్రక్కన యాదవ నగర్ కాలనీ ఆర్చి ముఖ ద్వారం ను ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

సూర్యాపేటలో చాయ్ మిల్లెట్స్ ప్రారంభం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు24) సూర్యాపేట : నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. అనేక పౌష్టిక విలువలతో కూడిన చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు.మారుతున్న జీవన శైలి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో అనేక పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను అందించేందుకు బైరి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాయ్ మిల్లెట్స్ ఫ్రాంఛైజ్ ను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు బైరి శ్యామ్ మాట్లాడుతూ తాము నూతనంగా ప్రారంభించిన చాయ్ మిల్లెట్స్ నందు ఊదలు, అరికెలు, రాగి, జొన్న,కొర్రలతో తయారు చేసిన ఆరోగ్యకరమైనఆహార పదార్థాలను పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు.నాణ్యతతో కూడిన చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల టిఫిన్స్, మీల్స్ ను అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, గోదాల రంగారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు,గోపాల్ రెడ్డి, పంతంగి దశరథ, నాగుల వాసు, మాజీ కౌన్సిలర్లు అనంతల యాదగిరి, పద్మ, శబరి, దివ్య, చాయ్ మిల్లెట్స్ ఫౌండర్ సతీష్, డైరెక్టర్ కిరణ్, నిర్వాహకులు బైరి శ్యాంసుందర్, నాగరాజు, నరసయ్య,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కుటుంబాలు ఒకే వేదికపైకి రావడం హర్షనీయం

వివాహ సంబంధాలను కుదర్చడం సంతోషకరం ఘనంగా పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు24) సూర్యాపేట : పెళ్లి సంబంధాలు చూడటం కష్టమైన నేటి రోజుల్లో పద్మశాలి కుటుంబాలను ఒకే వేదికపై తీసుకువచ్చి వివాహ సంబంధాలను కుదర్చటం సంతోషంగా ఉందని పద్మశాలి సేవ సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ సెంటర్ సమీపంలోని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు నచ్చిన, అన్ని విధాల అనుకూలంగా ఉండే సంబంధాలను కుదుర్చుకునేందుకు వధూవరుల పరిచయం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆదరించి అనేక పద్మశాలి కుటుంబాలు ఒకే వేదిక పైకి రావటం హర్షనీయమని అన్నారు. అనంతరం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి 100 దరఖాస్తులు రాగా, 300 మందికి పైగా హాజరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, ట్రెజరర్ పెండెం కృష్ణ కుమార్, కార్యక్రమ నిర్వహకులుచలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్, పున్న వెంకన్న, మిర్యాల సుధాకర్, యలగందుల నాగేశ్వరరావు, వరకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉదయం నడక ఆరోగ్యానికి అన్నివిదాల మేలు చేస్తుంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లా ఉదయం నడక ఆరోగ్యానికి అన్నివిదాల మేలు చేస్తుందని నడక అనేది గుండె జబ్బులు,అధిక రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారించడానికి ఉదయం నడక వ్యాయామము యోగా లాంటి సాదనలు సహాయపడుతాయని.నడక వల్ల ఎముకలు మరియు కండరాలను బలోపేతం చేస్తుందని,ఆరోగ్యకరమైన బరువును తగ్గించడానికి నడక సహాయపడడమేకాక మానసిక స్థితిని మెరుగుపర్చి శరీర శక్తి స్థాయిలను పెంచుతుందని.నడక అనేది సులభంగా చేయగల వ్యాయామని ప్రతిరోజూ ఉదయం నడక తప్పని సరిగా చేయాల్సిందేనని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు వారి అనుభవాలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం నడక సాదన పూర్తి చేసుకున్న అనంతరం ఈవిధంగా అన్నారు.క్రమం తప్పకుండా నడవడం వల్ల హృదయ స్పందన రేటు పెరిగి రక్త ప్రసరణ మెరుగుపడడమే కాకుండా, రక్తపోటు తగ్గి గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని నడక అదనపు శరీర కొవ్వును కరిగిస్తుంద న్నారు. నడక వలన రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని, ఇది మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు.నడక వల్ల ఎముకలు మరియు కండరాలను బలోపేతం చేస్తూ శరీర ఒత్తిడి నిరాశను తగ్గించడంలో సహాయపడుతుందని, మానసిక స్థితిని పెంచుతుందన్నారు. శారీరక శ్రమ ఆత్మగౌరవాన్ని పెంచుతుందని. దినచర్యలో నడకను భాగంగా చేసుకోవడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందవచ్చని.కొత్త స్నేహితులను సంపాదించుకోవచ్చని తెలియజేశారు.అందువల్ల వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ ఉదయం సాయంత్రం నడక సాదన చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు,రావూరి శ్రీనివాస్,గంగవరపు వీరభద్రం,పాటి శ్రీనివాస్,రవి,తాళ్ళూరి సత్యనారాయణ,వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 25 ఆగస్టు 2025

# ప్రజా అవసరాలను గుర్తించి, వివరాలు అడిగి, తెలుసుకుంటున్న,డాక్టర్,ఎమ్మెల్యేదంపతుల అనుచరులు:



సత్తుపల్లి ఆగస్టు 23,ప్రజా గొంతుక న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో,1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఎక్కువ సమయం,49 సంవత్సరాలు. అధికారంలో ఉన్న పార్టీ. భారత తొలి ప్రధానమంత్రి అయిన జవాహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో, కాంగ్రెస్ పార్టీ సామ్యవాద విధానాలను అనుసరించి ప్రణాళికా సంఘాన్ని ఏర్పరచి, పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి అమలు చేసింది. నెహ్రూ తరువాత లాల్ బహదూర్ శాస్త్రి స్వల్పకాల పరిపాలన తరువాత, ఇందిరా గాంధీ పార్టీ నాయకత్వం చేపట్టింది.స్వాతంత్ర్యం తరువాత జరిగిన,17 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 7 సార్లు స్వయంగా మెజారిటీ సాధించగా, మరో మూడు సార్లు కూటమిని ఏర్పరచి అధికారానికొచ్చింది. మొత్తం 54 సంవత్సరాల పాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరచింది. కాంగ్రెసు పార్టీ తరఫున మొత్తం ఆరుగురు ప్రధాన మంత్రులు దేశాన్ని పాలించారు. జవాహర్ లాల్ నెహ్రూ తొలి ప్రధాని,కాగా, మన్మోహన్ సింగ్ పార్టీ తరఫున చివరి ప్రధాన మంత్రి. ప్రధానమంత్రిగా పూర్తికాలం పనిచేసిన తొట్టతొలి నెహ్రూ కుటుంబేతర కాంగ్రెసు పార్టీ నాయకుడు పి.వి.నరసింహారావు2024 ఏప్రిల్ నాటికి%శీ% మల్లికార్జున ఖర్గే పార్టీకి అధ్యక్షుడిగా ఉండగా, కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో పార్టీ అధికారంలో ఉంది. జార?ండ్, తమిళనాడు రాష్ట్రాల్లో అధికార కూటమిలో భాగస్వామిగా అధికారంలో ఉంది. ప్రజా అవసరాలను గుర్తించే పనిలో భాగంగా,కుక్కలు కోతుల సమస్యను నియంత్రించడానికిమనమంతా కలిసి కృషి చేయాలి. కాలనీలో ఉన్న కోతులను ఎక్కువ వరకూ, నియంత్రించాలి. కోతులు విషయంలో కొంచెం ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది.అవి ఎప్పుడూ ఒకే చోట ఉండవు, అందుకే వాటిని పట్టుకునే వారు అందుబాటులోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరిస్తాం. చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇళ్లు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేపట్టాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్. ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశిస్తున్నారు. అభివృద్ధి పథకాలను, ఇంటింటికి వెళ్లి, వివరిస్తూ, వాళ్ళ అవసరాలను గుర్తించి, వివరాలు అడిగి తెలుసుకుని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో, గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి, మహిళలకు ఫ్రీ బస్సు ఇందిరమ్మ గృహాలు, వృద్ధాప్య పెన్షన్లు,మరియు ఇందిరమ్మ గృహాల పరిశీలన చేసారు. ఈ కార్యక్రమంలో, మట్టా చెన్నారావు, గొల్లమూడి మధు, కొండా వినయ్, కృష్ణయ్య. తాళ్ల రాజేంద్ర, కెన్నెరా, రాంబాబు, త దకముళ్ళ ప్రసాద్, హర్ష, నల్లంటి. రాంబాబు,గద్దల రామకృష్ణ. గద్దల బాలకృష్ణ. మరిడి రామారావు,తదితరులు పాల్గొన్నారు.



## శివారు ప్రాంతాలు విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని శివారు ప్రాంతాలు-ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు24) సూర్యాపేట:శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డు స్నేహ నగర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డితో కలిసి పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా వర్షం నీరు ఖాళీ స్థలాలలో నిలిచి దోమలు వస్తుండటంతో, పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని, తాత్కాలికంగా నీరు నిలువకుండా ఇరిగేషన్ వారితో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని తెలిపారు.ఖాళీ స్థలం యజమానులకు సమాచారం ఇచ్చి నీళ్లు నిలువ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని తెలిపారు.స్నేహ నగర్ కాలనీ వాసుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పద్మ, నాయకులు పంతంగి దశరథ, గోదాల రంగారెడ్డి, మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## యూరియా బస్తాల కోసం రైతులు బారులు
## ఇంకా కొంతమంది రైతులకు నిరాశ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు యూరియా ఇస్తున్నారన్న సమాచారం తెలుసుకొని రైతులు సుమారు 300 మంది పైగా ఉదయం 5 గంటల నుండి క్యూలో నిలబడిన పరిస్థితి 11 గంటల వరకు యూరియా పంపిణీ చేయగా సుమారు 200 మంది రైతులు మాత్రమే యూరియా ఒకటి రెండు బస్తాలు తీసుకోగా మిగతా 100 మంది పైగా రైతులకు నిరాశే మిగిలింది వరి నాట్లు వేసి సుమారు 20 రోజులు దాటినప్పటికీ మొదటి దప యూరియా అంధకా నానా ఇబ్బందులు పడుతున్నా రైతులు నెక్కొండ మండల పరిధిలోని అన్ని సొసైటీల ద్వారా పంపిణీ విషయంలో ఇదే పరిస్థితి ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ప్రభుత్వం వెంటనే రైతులకు అందుబాటులో యూరియా సకాలంలో అందించాలని అందితేనే పంట దిగుబడి వస్తుందని లేకపోతే రైతులంతా నష్టపోతారని ఇప్పటికే ఎకరానికి సుమారు 25వేల నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ జరిగే విధంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలో
### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక ) మేడ్చల్ మల్కాజ్గిరి మేడ్చల్ పట్టణంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయన్నీ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర చీఫ్ విప్, శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డ, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్,ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేయడంలో ఈ జిల్లా కార్యాలయం కీలకపాత్ర పోషిస్తుందని,ప్రజలకు, కార్యకర్తలకు సులభంగా అందుబాటులో ఉండే కేంద్రంగా ఇది నిలుస్తుందని,ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సమావేశాలు, సమన్వయ కార్యక్రమాలన్నీ ఈ కార్యాలయం ద్వారా నిర్వహించబడతాయనిజిల్లాలో పార్టీ శక్తి మరింత బలోపేతం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, డీసీసీ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,జీహెచ్ఎమ్సీ డివిజన్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ, ఐఎన్టీయుసీ ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు మరియు తదికార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన అధికారులు..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు24//హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను శనివారం ఎంపీ డి ఓ శంకర్, కార్యదర్శి స్వప్న పరిశీలించారు.లబ్ధిదారులు నూరిన్నిసా బేగం, ఆపియా బేగం లతో అధికారులు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పనులను వేగ వంతంగా పూర్తిచేయాలని ,అదేవిధంగా మద్యదళారుల మాటలు నమ్మి ఎవరికి కూడా డబ్బులు ఇవ్వరాదని వారు లబ్ధి దారులకు సూచించారు.ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటంల వెంకటేశం, ఆందోలు కళ్యాణ్ కుమార్, తదితరులు ఉన్నారు.



## ప్రమాదపు అంచులో గోమాతలు, పట్టించుకోని దేవస్థాన అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన గోవులు ప్రమాదపు అంచులో ఉన్నాయి.భక్తులు స్వామి వారికి మొక్కు రూపంలో గోవులను దేవస్థానానికి ఇస్తుంటారు అటువంటి గోవులను దేవస్థానం అధికారులు గోశాల ఏర్పాటు చేసి వాటిని సంరక్షణ చేయాలి కానీ మల్దకల్ లో అందుకు భిన్నంగా ఉంది ఆలయానికి భక్తులు సమర్పించే గోవులను దేవస్థాన అధికారులు సంరక్షణ చేయకుండా వాటిని రోడ్లపైకి విచ్చలవిడిగా వదిలి పెట్టడం వలన గోవులు తిండి లేక ప్లాస్టిక్ కవర్లు తిని అనారోగ్యం పాలవుతున్నాయి అంతే కాక రోడ్లపై వచ్చే వాహనాలు తగిలి గోవులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి, దేవస్థానం అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదనిగో ప్రేమికులు,భక్తులు అసహనం వ్యక్తంచేస్తున్నారు.కేవలం దేవస్తాన ఆదాయం పైన మాత్రమే దేవస్థాన అధికారులు దృష్టి సారించి గోవులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.దేవస్థానానికి లక్షలలో ఆదాయం వస్తున్న దేవస్థానం అధికారులు గోశాల ఏర్పాటు చేసి గోవులను సంరక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించటం వలన గోవులు తిండి లేక చనిపోయే ప్రమాదం ఉంది.కావున జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబందించిన గోవులకు గోశాల ఏర్పాటు చేసి గోవులను రక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## శ్రీ,సత్య సాయి బాబా, జయంతి సంబరాల్లో,

పాల్గొని, వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన,డాక్టర్ :మట్టా దయానంద్,సత్తుపల్లి ఆగస్టు 24, ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి మండలం.గౌరిగూడెం గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి సందర్భంగా శ్రీ సత్య సాయి బాబా గ్రామోత్సవ సంబరాల్లో పాల్గొని, వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి,మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో,సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీ సత్య సాయిబాబా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.







## శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో ప్రత్యేక పూజ లోపాల్గొన్న కార్పొరేటర్ బన్నాల ఉప్పల్ నియోజకవర్గం

ప్రజా గొంతుక ప్రతినిధి చిల్కానగర్ డివిజన్లోని ఈస్ట్ కళ్యాణపురిలో ఉప్పల్ ఆర్య సమాజ్ తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రావణ గాయత్రి మహా యజ్ఞంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడి చరిత్ర పై క్విజ్, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్ కి విజేతలుగా గెలుపొందిన వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రావణ గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులందరికీ ఆ గాయత్రి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తపస్య ఫౌండేషన్ ఆచార్యవేద సింధు ఏర్పాటు చేయడం నిజంగా కూడా చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తపస్య ఫౌండేషన్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కార్యదర్శి బొల్లా విజయ్ కుమార్ కోశాధికారులు పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్, మహేందర్ జైస్వాల్ ,పండిత్ విజయ్ కుమార్, మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మల్కాజిగిరి జిల్లాలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజాగొంతుక ప్రతినిధి మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి నాయకత్వం లో కొత్త కార్యాలయ ప్రారంభం జిల్లా కాంగ్రెస్ పార్టీకి మరింత ఉత్సాహాన్ని, శక్తిని తీసుకువస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ కె దుర్గ, శ్రీకాంత్, శరత్, కపిల్,అరుణ మున్సిపల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టరేట్ సతీష్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన సాహితీ కళావేదిక సభ్యులు, ప్రజా సంఘాలు.

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 24 ఉదయమే సతీష్ యాదవ్ ఇంటికి వెళ్లిన సాహితీ కళావేదిక సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు సమాజ సేవలో డాక్టరేట్ పొందిన సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను అభినందించి శాలువాలతో సత్కారం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు వారు కవితలు చెబుతూ పాటలు పాడుతూ , సతీష్ యాదవ్ ను అభినందించారు. రాబోవు కాలంలో అందరం కలిసి వనపర్తినీ కాపాడుతూ సమాజ అభివృద్ధికి, దోహదం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళావేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్, కవి బై రోజు చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు గౌరవ డాక్టరేట్ కంటీ నిరంజనయ్యా, వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కవి సత్తార్, బహుజన వేదిక అధ్యక్షుడు గంధం నాగరాజు, జై భీమ్ సేన అధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు డి రాములు, ఉపాధ్యాయుడు రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కి నివాళు లర్పించిన దత్తు నాయక్

ప్రజల పక్షపాతి సురవరం సుధాకర్ రెడ్డి..... బీ దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి, మాజీ నల్గొండ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి ఆగస్టు 22 శుక్రవారం రాత్రి 9.30 కు తుది శ్వాస విడిచారు.



ఈ సందర్భంగా అంతిమయాత్రలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ వారి భౌతిక దయాన్ని నివాళులు అర్పించి అంతిమయాత్ర లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ .. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాంతం ప్రజల కోసం కార్మికుల కోసం బడుగు జీవుల హక్కుల కోసం ముందుండి పోరాటం చేసిన నడిపించినటువంటి త్యాగధనుడు సుధాకర్ రెడ్డి గారు. వామపక్ష పార్టీలను ఐక్యం చేసి విద్యుత్తు ఉద్యమాన్ని నడిపించిన ముఖ్య నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి . ప్రజల కోసం ప్రజల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రజావాణిగా నిలబడ్డారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష ఐడియాలజీలో ప్రయాణం చేసి చివరి వరకు అదే ప్రయాణంలో నడిచారు. చివరికి వారి నేత్రాలను ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ లో దానం చేసి భౌతికయానికి కూడా వైద్య విద్యార్థులకు దానం ఇచ్చినటువంటి గొప్ప కమ్యూనిస్టు నాయకుడు. ఇలాంటి త్యాగం కేవలం కమ్యూనిస్టులకే చెందుతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో కందుకూరు మండల కార్యదర్శి కొమగల రాజు , బ్రహ్మచారి, దేవేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాపూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజాగొంతుక ప్రతినిధి(మల్దకల్) ఆగస్టు 24:తాము చదివిన పాఠశాలను మరిచిపోకుండా మళ్లీ అదే పాఠశాలలో అందరు మిత్రులు కలుసుకుని ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకొని ఎంతో సంతోషపడిన క్షణాలివి. మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 సంవత్సరములో 10వ తరగతి చదివిన బ్యాచ్ పూర్వవిద్యార్థిని,విద్యార్థులు ఆదివారం పాఠశాలలో వారి ఉపాధ్యాయుల సమక్షంలో కలుసుకొని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తిరుమల్ రెడ్డి,ఈదన్న,రజినీకాంత్,వీరేష్, తిమ్మరాజు, భగవంతు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి అదృశ్యం



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే మేడిపల్లి మండలం బాసెట్టి మహేష్ వయస్సు 30 సంవత్సరాలు టెలిఫోన్ కాలనీ బోడుప్పల్ నివాసం ఉంటున్నాడు. ఆర్థిక సమస్యల విషయంలో తన అన్న కు, నాన్నకు, తనకి గొడవ జరిగింది. ఆ యొక్క గొడవలో తన అన్న తన యొక్క నాన్నని నెట్టి వేయడంతో తన నాన్న మనస్థాపానికి లోనై ఇంటి నుండి తేదీ 23.08.2025 నాడు మధ్యాహ్నం 02: 45 నిమిషాల సమయం లో తనకి సంబంధించిన ఫోను, బైక్ ని ఇంట్లోనే వదిలిపెట్టి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్ళి మరల ఇంటికి తిరిగి రాలేదు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది

## ఎలుక పడిన నీరు త్రాగిన విద్యార్థుల అస్వస్థత..

### పరామర్శించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



ఎలుక పడిన నీరు త్రాగి అస్వతకు గురైన సంఘటన శివం పేట మండలం రత్నాపూర్ లో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు శనివారం ఉదయం అంగన్వాడీ కేంద్రంలో ఎలుక పడిన నీరు తాగి అంగన్వాడీ విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో గమనించిన అంగన్వాడీ సిబ్బంది హుటా హుటిన విద్యార్థులను నర్సాపూర్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న స్తానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అస్వస్థతకు గురై నర్సాపూర్ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి అస్వస్థతకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని ఇప్పటికైనా స్పందించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త, మాజీ జడ్పీ కోప్షన్ మెంబర్ మన్సూర్, రమణ గౌడ్, బిక్షపతి నయీముద్దిన్ తదితరులు ఉన్నారు

## ఈదునూరి విష్ణువర్ధన్ పై కేసు నమోదు



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామానికి చెందిన ఈ దునూరి విష్ణువర్ధన్ బబ్లు గతంలో హైదరాబాదులో గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడ్డాడు , జైలు జీవితం గడిపి బయటికి వచ్చాడు 2024 సం లో కూడా ఒక వ్యక్తిని కొట్టిన కేసులో అతనిపై కేసు నమోదు అయింది అనంతరం 20.08.2025 రోజున నెక్కొండ గ్రామంలోని తెలంగాణ తల్లి సెంటర్ వద్ద ఒక వ్యక్తితో అకారణంగా గొడవపడి, కొట్టిన విషయంలో విష్ణువర్ధన్ పై కేసు నమోదు, చేశామని , అంతేకాకుండా అతను తరచుగా గ్రామంలో వచ్చి పోయే వారిని ఇబ్బందులు పెడుతూ, గొడవలు పడుతుండటంతో అతని పై మరొక ఫిర్యాదు రావడంతో ఈ రోజు కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు

## పేద విద్యార్థులకు మేమున్నాం

హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఓరఫాన్ చిల్డ్రన్ సంస్థ ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 24) మెదక్ జిల్లా, పాపన్నపేట మండలం, నర్సింగ్రావుపల్లి తండాకు చెందిన ఎం. అంకిత చిన్నప్పటి నుంచే డాక్టర్ కావాలని కోరిక. ఆ దిశగా బాగా చదువుతూ ముందుకు సాగింది. అంకిత తండ్రి ఎం. రాజు రైతు. ఇటీవల ప్రమాదానికి గురై చాలా రోజులనుండి పనికి వెళ్లలేకపోతున్నారు. తల్లి పెంటి రోజువారీ కూలి చేస్తూ ముగ్గురు పిల్లలను పోషిస్తూ కుటుంబాన్ని




నెట్టుకొస్తున్నారు. ఆమె సంపాదన కుటుంబ ఖర్చులకే సరిపోతుండటంతో, అంకిత చదువుల కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందించలేకపోయారు. అంకిత ఎకలవ్య మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ (బైపీసీ) పూర్తి చేసి, నీట్ లో 307 మార్కులు, ఎంసెట్ లో 3700 ర్యాంకు సాధించింది. దీంతో వెటర్నరీ కోర్సులో సీటు వచ్చే అవకాశం ఉంది. అయితే డాక్టర్ కావాలన్న తన కలను వదులుకోకుండా, మరోసారి లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ చేయాలని సంకల్పించింది. కానీ ఆర్థిక పరిస్థితులు వల్ల ఆమె ఎంబిబిఎస్ వదులు కోవాలని అనుకుంది ఈ సందర్భంలో ఆమె మనుస్ (హెచ్ హెచ్ ఓ సి) అనే స్వచ్ఛంద సంస్థను ను సంప్రదించింది . ఆమె పరిస్థితులు, పట్టుదల పరిశీలించిన మనుసు హ్వోక్ సభ్యులు ఆమె తపనను గుర్తించి, 35,000 ఆర్థిక సహాయం అందించారు. దీని ద్వారా అంకితను అడ్వాన్స్డ్ బ్లాక్ బోర్డ్ అకాడమీ, బీరమల్గూడలో నీట్ కోచింగ్‌లో చేర్పించారు. ఈ సందర్భంగా మనుసు హ్వోక్ ప్రతినిధులు లకేష్, మహేష్, మనోజ్ మాట్లాడుతూ %-%"మా సంస్థ లక్ష్యం ప్రతిభావంతులైన, కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల వెనుకబడే విద్యార్థులను ప్రోత్సహించడం. చదువులో ముందుకు సాగాలనే ఆత్మవిశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి మేము అండగా ఉంటాము అని తెలిపారు మా సంస్థ కి సంప్రదించవలసిన నెంబర్ 87900 05140%ఔవఎ ఒట్వ:ఒఒఒ.ఝఅబంప్ట్రష్ట్రశీఒ.శీత్ర



## పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించిన...

-బిజెపి జిల్లా అధ్యక్షులు టి. రామాంజనేయులు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( ప్రజా గుంతక):గద్వాలజిల్లా కేంద్రంలోని గంట వీధికి చెందిన డాక్టర్ రజనీకాంత్ సోదరుడైన సూర్య కృష్ణ మృతి చెందిన విషయం తెలుసుకొని వెంటనే వారి స్వగృహానికి వెళ్లి,ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.








## 42 కిలోమీటర్ల రన్ ను పూర్తి చేసిన వలిగొండ వాసులు

వలిగొండ, ప్రజా గొంతుక తెలంగాణలోని అతిపెద్ద ఎన్ఎండిసి మారతాన్ రన్ ను హైదరాబాద్ రన్నర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ రన్ లో వలిగొండ మండలం ప్రొద్దుటూరు గ్రామం కు చెందిన సీఐ దుబ్బ కిషన్ 42 కిలోమీటర్లను 4.21 నిమిషాల్లో పూర్తి చేయడం జరిగింది. అదేవిధంగా నాగారం గ్రామం కు చెందిన కట్ట శేఖర్ 42 కిలోమీటర్ల రన్ ను 5.58 నిమిషాల్లో పూర్తి చేశారు. దాసిరెడ్డిగూడెం చెందిన దంతూరి నరసింహ 21 కిలోమీటర్లు 2.30 నిమిషాల్లో పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 25 ఆగస్టు 2025

# గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కె%శీ% గ్రామానికి రూ. 3.90 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారికి శంకుస్థాపన చేసిన అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం భవనం ప్రారంభంవనపర్తి జిల్లా (ప్రజా గొంతుక )ఆగస్టు 24 గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రజలకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం వీపనగండ్ల మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తో కలిసి వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కం గ్రామానికి రూ. 3.90 కోట్లతో నిర్మించనున్న బీటీ రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ వీపనగండ్ల మండల కేంద్రం నుంచి బెక్కం వరకు నిర్మించనున్న బీటీ రహదారిని నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే లక్ష్యమని తెలిపారు. గతంలో తాను పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజిక వర్గం లో రూ. 300 కోట్లతో సిసి రహదారులు, రూ. 600 కోట్లతో బీటీ రహదారులు నిర్మించే అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన సహకారం ఉంటుందని చెప్పారు. మండల పరిధిలో నాలుగు ఎకరాల భూమిలో స్పోర్ట్స్ కోసం స్టేడియాన్ని ఏర్పాటు చేయించేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుట్టు మిషన్ల పంపిణీనిరుపేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన కుట్టు మిషన్లను 19 మంది మైనారిటీ నిరుపేద మహిళా లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. వాటిని సద్వినియోగం చేసుకొని, ఉపాధి పొందాలని వారికి సూచించారు. మహిళలు ఎటువంటి భయం లేకుండా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ముందుకు రాణించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ వీపనగండ్ల మండల కేంద్రంలో అలివేల, బొల్లారం గ్రామ పరిధిలో మంజుల, రాధా అనే లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ప్రభుత్వం నుంచి విడతల వారీగా రూ. 5 లక్షలు మంజూరు చేస్తుందని, ఇందుకోసం ఎవరికీ ఒక రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని మంత్రి లబ్ధిదారులకు సూచించారు. ఇల్లు లేని అత్యంత నిరుపేదలకే ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేకూరాలని, అనర్హులకు ఇందిరమ్మ ఇంటి లబ్ధి చేయవద్దని అధికారులకు సూచించారు. అదేవిధంగా నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి వెనువెంటనే బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆరోగ్య ఉప కేంద్ర భవనాన్ని ప్రారంభించిన మంత్రిబొల్లారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. అదేవిధంగా బొల్లారం గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ. 5 లక్షలతో చేపట్టిన పనులకు మంత్రి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# .-శివరామాంజనేయా ఆలయంలో నిత్య భజన అన్నదాన కార్యక్రమాలు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (ప్రజా గొంతుక):గద్వాల, జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల శ్రీ శివరామాం జనేయ ఆలయంలో నిత్య భజన అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనే యులు తెలిపారు. 19 వ వార్డ్ రాధాకృష్ణ కాలనీలో గల శ్రీశివరామా ఆంజనేయ ఆలయంలో గత నెల రోజులుగా సుబ్బారెడ్డి, బళ్లారి సుధాకర్ బృందం వారిచే నిత్యం సాయంకాలం భజన, ప్రతి పౌర్ణమి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం అన్నదానం వైభవోపేతంగా నిర్వహించ బడుతున్నాయన్నారు. ఈ ఆలయం దినదిన అభివృద్ధి చెందుతున్నదనీ, దీనికి గాను నాతో పాటు ముత్యాల వెంకట్ రామ్ రెడ్డి, సీడ్ బ్రహ్మయ్య, జగదీశ్వర్ రెడ్డి. ఆచారి కృష్ణచారిలు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఆలయ సేవధికారులుగా బీజేపీ రాఘవేందర్ రావ్, బిలకంటి శ్రీధర్, బీజేపీ శ్యామ్ రావ్, వ్యవహారిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భజన బృందనికి ఘన సన్మానం చేశారు.



# రేపు ఉదయం జరగబోయే బీసీ ల 42 శాతం రిజర్వేషన్ల కై...

ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 24( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ ఉపాధ్యాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. బహుజనుల సహకారంతో నడుస్తున్న అగ్రవర్ణ ప్రభుత్వాలు రిజర్వేషన్ల శాతాన్ని పెంచకపోవడం విడ్డూరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ,రేపు తేదీ 25/08/2025 న, ఉదయం 11 గంటలకు, గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో జరుపబడును. కావున 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై,మరియు రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చుటకై పెద్దఎత్తున బీసీ లు,విద్యార్థి,ప్రజా,బహుజన మేధావులు, ప్రజాస్వామిక వాదులు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.అఖిలపక్ష, ప్రజా, బహుజన సంఘాల ఐక్యవేదిక.జోగులాంబ గద్వాల జిల్లా.

# ప్రభుత్వం అధికారికంగా బిసి రిజర్వేషన్ అమలు చేయాలి

–తెలంగాణ జాగృతి బీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్యకుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక )



తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో ఖచ్చితంగా బీసీ రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేసి మాటమీద నిలబడాలని తెలంగాణ జాగృతి బీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 42శాతం బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం రాలేదని కుంటి సాకులు చెబుతూ పార్టీ పరంగా బిసి రిజర్వేషన్లు ఇస్తామంటూ ప్రకటన చేసిందని వస్తున్న సాధారణ సమాచారంతో బీసీ ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని, బీసీల మనోభావాలతో చెలగాటమాడితే తప్పక ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. బీసీలపై ప్రేమే ఉంటే 42శాతం బిసి రిజర్వేషన్లను అధికారికంగా అమలు చేసి ప్రజా విశ్వాసం పొందాలని సూచించారు. గత ఏడాది కాలంగా బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామంటూ మభ్య పెడుతూ వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వపరంగా రిజర్వేషన్ అమలు చేయకుండా పార్టీ పరంగా రిజర్వేషన్ కేటాయిస్తే బీసీ ప్రజల ఆగ్రహానికి బాధ్యత కాంగ్రెస్ నాయకులేనని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ ప్రభుత్వ పరంగా అమలు చేయడానికి కృషి చేయాలని కోరారు.

# ఎనిమిదవ యానివర్సరీ ని, యువసేవ సమితి ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన డ్రగ్స్అవేర్నెస్ ప్రోగ్రాం

హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.సత్తుపల్లి ఆగష్టు 24, ప్రజా గొంతుక న్యూస్ :ఈ సందర్భంగా డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొని యువత కి విద్యార్థులకు అనేక రకాలు సూచనలు చేసిన దయానంద్.డ్రగ్స్ కి మత్తు పదార్థాలకు అలవాటు పడి కుటుంబాలు చిన్న భిన్నమైతున్న తరుణంలో, అది ఒక వ్యసనంగా మారి విద్యార్థుల జీవితాలు చెడిపోతున్న దృశ్యాలు మాకల్లారా



చూసాం.ఇలాంటి పరిస్థితిని నిర్మూలించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే గా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎన్నిక అయినా వెంటనే సుమారు 10 నెలలపాటు పోలీస్ శాఖను అనుసంధానం చేసుకొని డ్రగ్స్ నిర్మూలించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది. దాని ఫలితమే ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో చాలా వరకు డ్రగ్స్ వాడకం అనేది తగ్గిపోయింది. డ్రగ్స్ అనే సాంప్రదాయాన్ని అసలు ఆపాలి అని, అసలు డ్రగ్స్ అనేది ఎక్కడ తయారవుతుంది ఎలా వస్తుంది అనేది నిఘపెట్టి, అది తయారయ్యే ప్లేసు వచ్చే విధానాన్ని తెలుసుకొని అక్కడ హెచ్చరికలు జారీ చేసి వారి మీద శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ దాన్ని నిర్మూలించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టి చేస్తున్నాము.విద్యార్థులు యువకులు కూడా డ్రగ్స్ అనే దానికి దూరంగా ఉండి మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మీరు ఒక ఉన్నతమైన స్థానంలో ఉంటే ఈ నియోజకవర్గ శాసనసభ్యులుగా మాకు అంతకంటే ఆనందం ఇంకేమీ ఉండదని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఈ యొక్క ఎవేర్నెస్ ప్రోగ్రాంలో విద్యార్థులకు యువతకి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం టౌన్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు , చల్లగుల నరసింహ రావు , కమల్ పాషా , సత్తుపల్లి వేంసూరు సబ్ ఇన్స్పెక్టర్లు మరియు యువ సేవ సమితి టీం మరియు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగోన్నారు.



# వికలాంగులకు 6,000 పింఛన్లు వెంటనే అమలు చేయాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24:మెదక్ జిల్లా.నర్సాపూర్ నియోజకవర్గ కంచర్ల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన దివ్యాంగుల సభకు ముఖ్యఅతిథిగా శ్రీ గౌరవ మాన్య మందకృష్ణ మాదిగ, దివ్యాంగుల పెన్షన్ల పెంపు కోసం శివంపేట నుండి భారీ ఎత్తున మహిళ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పాములపర్తి మాధవి,శివంపేట మండల అధ్యక్షుడు బాసంపల్లి స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సభకు భారీ ఎత్తున వెళ్లడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం వికలాంగులకు 6,000 వేల రూపాయల పింఛన్ను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీనిపక్షంలో రాబోవు రోజులలో ఉద్యమం తీవ్రతం చేస్తామని సభాముఖంగా తెలపడం జరిగింది.



# దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

ప్రజా గొంతుక// నర్సాపూర్ ఆగస్టు24//నర్సాపూర్ పట్టణానికి చెందిన 14వ వార్డు కౌన్సిలర్ తంగేడు పల్లి ఆంజనేయులు గౌడ్ తండ్రి రామ గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమం లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని రామా గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె వెంట మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ అశోక్ గౌడ్,నాయకులు సత్యం గౌడ్,బిక్షపతి, శేఖర్, రమణ గౌడ్,రాకేష్,సాకేత్,తదితరులు పాల్గొన్నారు

# బాలాపూర్ వినాయక ఉత్సవాలకు.. మంత్రులకు ఆహ్వానం.. పారిజాత నర్సింహారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో.. టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... ప్రఖ్యాత కలిగిన బాలాపూర్ వినాయకుడిని దర్శనానికి విచ్చేయవలసిందిగా.. బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అలియాస్ (అనసూయ)ని బాలాపూర్ వినాయకుని దర్శనానికి విచ్చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి ఎక్కే శ్రీనివాస్ నీరుడు శ్రీరాములు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గణేష్ నవరాత్రి ఉత్సవాలపై అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో



అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భద్రతా చర్యలు ప్రజల రక్షణ కోసం పాటించవలసిన నియమావళి గురించి సీఐ ప్రవీణ్ కుమార్ వివరించారు ఉత్సవాలు శాంతియుతంగా అంగరంగ వైభవంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆయన సూచించారు.

# సురవరంసుధాకర్ రెడ్డికిఘననివాళి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డివనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 24 రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం సురవరం సుధాకర్ రెడ్డి భౌతికఖాయం వద్ద నివాళులు అర్పించారు హైదరాబాద్



హిమయత్ నగర్ లో మఖ్దుమ్ భవన్ లో సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయం వద్ద వారు పుష్పాంజలి ఘటించారుఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారునిబద్ధతతో పనిచేసే నాయకులు కొందరే ఉంటారని అలాంటి నిబద్ధతగల నాయకులలో ఒకడైన సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు

# సీఐ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు ఆదివారం ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన




సమావేశాన్ని ముగించుకొని కోరుట్ల కు తిరిగి వస్తున్న సమయంలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబానికి ప్రమాదం జరిగింది. వెంటనే తన వాహనాన్ని ఆపి ప్రమాదానికి గురి అయిన ఆ కుటుంబ సభ్యులను తన వాహనంలో ఎక్కించుకొని, కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చి వైద్య పరీక్షలు చేయించారు. మానవత్వాన్ని చాటిన సీఐ సురేష్ బాబును ఈ సందర్భంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ కోరుట్ల పట్టణ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు గురు మంతల సత్తయ్య, సామల వేణుగోపాల్, బలిజ సంతోష్ కుమార్, పెండ్యాల చిన్న రాజం తదితరులు ఉన్నారు.

# యూరియా బస్తాల కోసం రైతుల కొరకు ప్రభుత్వం ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడ్తున్నది. ఎ. ఏం. సి డైరెక్టర్.రావుఫ్. వెల్లడి

స్థానిక ఎమ్మెల్యే ద్రుష్టి కి తీసుకెళ్తా ప్రజాగొంతుక. కామారెడ్డి. ఎల్లారెడ్డి./రామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల పరిధిలోని ఎల్లారెడ్డి వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు యూరియా ఇస్తున్నారన్న సమాచారం తెలుసుకొని రైతులు సుమారురైతులు యూరియా పంపిణీ చేయగా సుమారు 100.మంది రైతులు మాత్రమే యూరియా ఒకటి రెండు బస్తాలు తీసుకోగా మిగతా చాలా మంది పైగా రైతులకు




నిరాశే మిగిలింది వరి నాట్లు వేసి సుమారు 20 రోజులు దాటినప్పటికీ మొదటి దప యూరియా అంధకా నానా ఇబ్బందులు పడుతున్నా రైతులు రామారెడ్డి. ఎల్లారెడ్డి లాల మండల పరిధిలోని అన్ని సొసైటీల ద్వారా పంపిణీ విషయంలో ఇదే పరిస్థితి ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ప్రభుత్వం వెంటనే రైతులకు అందుబాటులో యూరియా సకాలంలో అందించాలని అందితేనే పంట దిగుబడి వస్తుందని లేకపోతే రైతులంతా నష్టపోతారని ఇప్పటికే ఎకరానికి సుమారు 25వేల నుండి 30 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ జరిగే విధంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేను వేడుకుంటున్నారు

# 20 నెలలు గడుస్తున్నా... అసైన్డ్ భూములను పట్టించుకోని ప్రభుత్వం ఉప్పరి శ్రీనివాస్

ల్యాండ్ పుల్లింగ్ పేరుతో భూములను లాక్కున్నారు తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 24:) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ.... హైదరాబాదులో అసైన్డ్ భూమి ఓనర్స్ అసోసియేషన్ %ు%అసైన్డ్ భూమి సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంసుందరయ్యా విజ్ఞాన కేంద్రంలో షోయబ్ హాలో నిర్వహించారు ఈ సమావేశంలో అసైన్డభూమి సమితి తెలంగాణ అధ్యక్షుడు ఉప్పరి శ్రీనివాస్ బహుజన్ సమాజ్ పార్టీ మరియు అసైన్డ్ భూమి సమితి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా గ్యార గోవర్ధన్ కి ఆహ్వానము అందడం జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు అసైన్డ్ భూమి ఎక్కువగా ఉన్నది మరియు ఆయా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున అసైన్డ్ రైతులు పాల్గొనారు ఉప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ల్యాండ్ పుల్లింగ్ పేరుతొ. చాల మంది అసైన్డభూములను లాక్కోవడం జరిగింది ఆభూములను తిరిగి ఆ య యజమానులకు ఇచ్చేయాలి 2)కొందరు తెలిసి తెలియక అసైన్డ్ భూములను కోల్పోవడం జరిగింది వాటిని తిరిగి రైతులకు అప్పగించాలని మనవి. 3)నీటి ప్రాజెక్టులకు రిజర్వయిలకు కోసం పేదరైతుల నుండి తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లిచాలి 4)పోట్ యాక్ట్ 1977 చట్టం ని రద్దు చేయాలి ఆ భూములు ఉన్న రైతులకు



సంపూర్ణ భూ యాజమాన్య హక్కులు కల్పించాలి లేదంటే ప్రభుత్యం పై వ్యతిరేకత ఏర్పడుతున్నది గతంలో అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని చట్టాన్ని సవరించి అసైన్మెంట్ భూమి గల వ్యక్తులకు పట్టా పాస్ బుక్కులు అందజేస్తామని వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ అధ్యర్యంలో కాంగ్రెస్పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది.కనుక. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు అసైన్డ్ భూముల మీద పెద్దగా ప్రభుత్వం స్పందించడం లేదు అని మాట్లాడుతూ ఇకనైనా రేవంతు రెడ్డి ఒక్క నిర్ణయం తీసుకోవాలని కోరారు. జాతీయ పార్టీ అయిన బహుజన్ సమాజ్ పార్టీ ఉత్తరప్రదేశ్లో భయంజీ మాయావతి పేద ప్రజలకు భూమి అంచడం జరిగింది ఆ విధంగా పక్క రాష్టం ఆంధ్రప్రదేశ్ భూమి పంచే కార్యక్రమం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కూడా.అసైన్డభూములకు పట్టాలివ్వడం జరిగింది. గత ప్రభుత్యం తీసుకోలేదు అని మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకుపోవాల్సిందిగాని సంఘం ప్రతినిధులు అయినటువంటి ఏరోళ్ల శివయ్య ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అసైన్డ్ భూమి సమితి తెలంగాణ అధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ మరియు అసైన్డ్ భూమి ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు వివిధ పార్టీల అధ్యక్షులు మరియు అసైన్డ్ భూమి రైతులు పాల్గొని ఇకముందు ఈ ఉద్యమం పెద్ద ఎత్తున నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగిందిఈ కార్యక్రమంలో డి.సుదర్శన్ బాబు సలహాదారులు. కృష్ణవేణి స్టాలిన్ మహిళా అధ్యక్షురాలు. డి. శంకర్ ఏఐఎస్బిఆర్ పి సెక్రెటరీ. బింగి రాములు టాలౌనా వైస్. ప్రసిడెంట్. గుంటి. విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట సబ్ జైలర్ సస్పెండ్

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మహిళా ఖైదీ సుచరిత మృతి చెందిన ఘటనలో నర్సంపేట సబ్ జైలర్ లక్ష్మీ శృతిని అధికారులు సస్పెండ్ చేశారు. ఈ నెల 13న వ్యభిచారం కేసులో అరెస్ట్ అయిన సుచరితను నర్సంపేట మహిళా జైలుకు తరలించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె 21న ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. విధుల్లో నిర్లక్ష్యం వహించినట్లు తేలడంతో ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం.



# గడ్డి మందు సేవించి వ్యక్తి మృతి

వలిగొండ ప్రజా గొంతుక గడ్డి మందు సేవించి వ్యక్తి మృతి చెందిన ఘటన.వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం దుపెల్లి గ్రామానికి చెందిన నారా బోయిన ఉప్పలయ్య వయసు 56 సంవత్సరంలు మంచినీటి సీసాలో ఉన్న పురుగుల మందు ను మంచినీరు అనుకోని త్రాగడంతో వాంతులు విరోచనాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రి రామన్నపేటకు తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు పంపించారు అక్కడ ఐదు రోజులు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు కుమారుడు మహేష్ పేర్కొన్నారు తన తండ్రి మృతితో ఎలాంటి అనుమానం లేదని తెలిపాడు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు



# భోయపోతు నర్సయ్య కుటుంబనికి ఆర్థిక సహాయం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 24 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండలం గంగదేవిపల్లి గ్రామానికి చెందిన బోయపోతూ నర్సయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున గంగదేవిపల్లి రాఘవపట్నం గ్రామలకు చెందిన గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, యువకులు, కలిసి చెందల రూపకంగా డెబ్బై వేయిల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబంని కి అందచేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు వారి తరుపున రెండు గ్రామాల ప్రజలకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు ఇట్టి కార్యక్రమం లో రెండు గ్రామాల ప్రజలు దాతలు పాల్గొనడం జరిగింది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి - కేటీఆర్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 24 (ప్రజాగొంతుక) : పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు చేసిన మంచిని చూపించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పనిచేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో




దూసుకుపోయిందని గుర్తు చేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపుల్లో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్‌ను కేసీఆర్ మార్చారని వ్యాఖ్యానించారు. అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా%ా% మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓటు వేశారని గుర్తు చేశారు. హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చివేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.మళ్లీ గెలిచి చూపించండి %ా%శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే%ా% ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 25 ఆగస్టు 2025



# చిన్నారులను పరామర్శించిన వరంగల్ సంక్షేమ అధికారి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 24:గౌరవ వరంగల్ రాజేడీ జాన్సి అలాగే మెదక్ జిల్లా సంక్షేమ అధికారి హైమవతి  నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 8మంది చిన్నారులకు పరామర్శించడం జరిగింది.నిన్న శివంపేట మండలం లోని రత్నాపూర్ గ్రామంలో చిన్నారులు ఎలుక పడి చనిపోయిన నీళ్లు తాగడం వలన అస్వస్థతకు గురైనట్టు విషయం తెలుసుకుని ఆసుపత్రిలోని పిల్లల ఆరోగ్య వివరాలను ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ గారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.పిల్లలకు ఎలాంటి ప్రాబ్లం లేదని కానీ మరో 24 ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉంచి తర్వాత వారిని డిశ్చార్జి చేస్తామని వైద్యాధి కారి చెప్పడం జరిగింది.రాజేడీ, మరియు డబ్ల్యుఓ హేమావతి పిల్లల తల్లి తండ్రులకు మాట్లాడి ఏ సమస్యా ఉన్న వెంటనే తెలియజేయాలని అందరం అందుబాటులో ఉంటామని తెలియజేయడం జరిగింది.ఆసుపత్రికి  రాజేడీ జాన్సి, డిడబ్ల్యు హైమవతి, సీడీపీఓ హేమ భార్గవి వెళ్ళడం జరిగింది.





ఈరోజు వనపర్తి జిల్లాలో వాల్మీకుల ముఖ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా రెండోసారి బిజెపి జిల్లా అధ్యక్షులు అయినటువంటి డి నారాయణ గారిని వాల్మీకి కుల పెద్దలు సన్మానించడం జరిగింది.జై వాల్మీకి జై జై వాల్మీకి



# హరిజనవాడకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి

చైతన్య యువజన మండలి అధ్యక్షుడు భాషిపంగు సునీల్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: చివ్వెంల మండలంలోని బండమీద చందుపట్ల హరిజనవాడకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని చైతన్య యువజన మండలి అధ్యక్షులు భాషిపంగు సునీల్ అన్నారు. మండల పరిధిలోని బండమీది చందుపట్ల  లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రారంభించినా తర్వాత కొన్ని రోజులు మాత్రమే మిషన్ భగీరథ వాటర్ వచ్చాయి ఆ తర్వాత హరిజనవాడకు మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన వారు హరిజనులే కదా వారు బోర్ వాటర్ తాగుతారు వారికి మిషన్ భగీరథ నీళ్లు ఎందుకు అన్నట్టుగా హరిజనవాడకు నీరు రాకుండా చేస్తున్నారని అన్నారు. పక్కనే గోదావరి తెలంగాణకు నీళ్లు లేవు ఒకప్పుడు ఇప్పుడు కూడా పక్కనే మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ కానీ హరిజనవాడకు మాత్రం నీళ్లు రావడం లేదు దీనిపై తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి వెంటనే హరిజనవాడకు మిషన్ భగీరథ వాటర్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజనమండలి నాయకులు గుద్దేటి మధుసూదన్, గంధం ఉదయ్, యాతాకుల నరేందర్, కోడి రమేష్,  కేయల రాములు, కొండ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



# దేవాలయంకు నల్లాలు వితరణ

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు24) సూర్యాపేట: జిల్లా కేంద్రం విద్యానగర్ లో అనంతుల రామలింగయ్య, సాలమ్మ వారు కట్టిన శ్రీ రామలింగేశ్వర సహిత శ్రీ శక్తి ఆంజనేయ, అయ్యప్ప స్వామి దేవాలయంకు ఆదివారం ట్యాప్స్(నల్లాలు) వితరణ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కు చెందిన చింతరెడ్డి పాపిరెడ్డి, వెన్నెల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నల్లాలు, టైల్స్, ఫ్లోరింగు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వారి పెళ్లి రోజు సందర్భంగా ఈరోజు ఓపెనింగ్ చేయడం జరిగిందని అన్నారు. వారికి, వారి కుటుంబానికి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ గ్రామ స్నేహ కాలనీలో రూ.25 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అవినీతిరహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను అవినీతి చేసినట్లు ఎవరు నిరూపించినా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను నాకు ఉన్న అధికారాన్ని పదవులు అమ్ముకోవడానికో పనులు అమ్ముకోవడానికో కాదు ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధికే వినియోగిస్తాను అని స్పష్టం చేశారు.అలాగే రాజకీయ విభేదాలను పక్కన పెట్టి అభివృద్ధి కోసం అందరూ సహకరించాలని కోరారు. పెద్దపెండ్యాల రోడ్డు నిర్మాణం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు త్వరలో చేపడతామని తెలిపారు. అదేవిధంగా ధర్మసాగర్ మోడల్ కాలనీలో రూ.50 లక్షలతో సీసీ రోడ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డిఈ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఏఈ భార్గవి, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన



పజాగొంతుక (మెదక్ ప్రతి నిది ఆగస్ట్ 24)నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కారం కోసం ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖాముఖి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని అప్పటికప్పుడే సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ నియోజకవర్గంలో చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ కోసం ఎమ్మెల్యే కు వినతి



ప్రజాగొంతుక (పాపన్నపేట, 24 ఆగస్టు) మండల కేంద్రమైన పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు రోడ్డు విస్తరణ మరియు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ పాపన్నపేట మండల నాయకులు ఆదివారం ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం అందజేశారు. పాపన్నపేట నుంచి కొంపల్లి వరకు పది కిలోమీటర్ల సింగిల్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, అనేక మూలమలుపులు ఉండడం వలన మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించినట్లు వారు తెలిపారు. దాంతో పాటు కొత్తపల్లి వంతెన వద్ద పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణానికి సైతం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, పార్టీ నాయకులు బాబర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యా



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ వినాయక చవితి నలుగుపిండి నుండి పార్వతిఅమ్మ ఊపిరి పోయగ అవతరించినావుతల్లి మాటను శిరసావహించిమహాదేవుడుని ఎదిరించినావు పల్లె పట్నం జనులంద నిను కొనియాడుతూ స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు దివి నుండి బువికి రావయ్య ఓ గౌరీ తనయా పూలు మామిడి తోరణాలతో అలంకరించి కుడుములు ఉండ్రాళ్లు నైవేద్యముగా పెట్టామయ్యా రావయ్య ఓ గణపయ్య విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యా భక్తి శ్రద్ధ లతో చేసిన పూజలు అందుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి నియ్యవయ్య తల్లిదండ్రుల కంటే మించిన పుణ్యక్షేత్రాలు ఏమీ లేవు అని భావించి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసిగణనాథుడవయినావుజికుంజరము వక్రము తెచ్చి పెట్టగ నీవు గజాననుడవయినావుమట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ఆదిపూజ్యుడికి అభివందనంపార్వతీనందనుడికి ప్రియవందనం చేస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలురచన శ్రీమతి మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లాతెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

# రక్తదాన శిబిరం విజయవంతం..

24 యూనిట్ల రక్తం సేకరణ..ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ ఆలయంలో ఈ రోజు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),కామారెడ్డి రక్తదాతల సమూహం,రెడ్ క్రాస్ సొసైటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు,ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,18 సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరక ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకూ 4 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేయడం జరిగిందని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న సాయిమిత్ర సిండికేట్ సభ్యులకు,రక్తదాతలందరికీ ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించడం నిర్వహించడం జరిగింది.ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు. రక్తదాతలు ప్రాణదాతలే అని,రక్తదాతల సేవలు వెలకట్ట లేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,డాక్టర్ వేదప్రకాష్, గంప ప్రసాద్,పర్వ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.



# మండల మైనార్టీల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తా.

జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అలీ. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 24: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అలీ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, మండలంలోని మైనార్టీల సంక్షేమం కోసం, ప్రభుత్వ పెద్దల దృష్టికి మైనార్టీల సమస్యలను పరిష్కరించడానికి అనునిత్యం కృషి చేస్తానని అన్నారు.ఈద్గాల అభివృద్ధికి, మసీదులోని ఇమామ్,ఇజాంలా నెలసరి వేతనాల పెంపుకు,మండలంలోని అభివృద్ధికి, ప్రభుత్వం ద్వారా మైనార్టీ సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను సకాలంలో అందేలా, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ,ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మొహీనుద్దీన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని షేక్ అలీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచితమైన స్థానం కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూనే, పార్టీలకు అతీతంగా, కులమతాలకు తగిన ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.



# అంబేద్కర్ విగ్రహానికి నివాళ్ళుఅర్పించిన



నల్ల శ్యామ్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 24 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, యన్ జి ఓ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు శ్రీ. ఐలేని శ్రీనివాసరావు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ గారు స్వాతంత్ర పొందిన నాటి కాలంలో నెలకొని ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అందరికి సమాన అవకాశాలు రావాలని రాజ్యాంగం రచన కమిటీ ఛైర్మన్ హోదాలో ప్రపంచంలో అమలవుతున్న రాజ్యాంగాలను చదివి దేశానికి అవసరమైన మంచి విషయాలను ఎంతో కష్టపడి పొందుపరిచారని కొనియాడారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని తహసీల్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ప్రభుద్ధ భారత్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు శ్రీ. నర్ర రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి ఆలోచలు సిద్ధంతలు, ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో జగిత్యాల పట్టణంలో ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నివాళ్ళ అర్పణ చేపడుతున్న నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. అంబేద్కర్ గారు ఆనాటి కాలంలో అంటరానితనం, అస్పృష్యత, కుల వివక్ష ఎదుర్కొని నిలబడి దేశానికి చక్కని నిర్దేశం చేసారని అన్నారు. జనాభా పెరుగుతున్న సందర్భములో కొత్త రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఉద్యమాలు జరుగుతాయని వారు తమ స్వత్రాంత్రను కోరినప్పుడు వాటి ఏర్పాటు ప్రక్రియ ఆర్టికల్ 3 ద్వారా అవకాశం కల్పించారు. అలానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో, ఇతర రాష్ట్రాల్లో తమ బ్రాంచిలు ఉన్నాయని అంబేద్కర్ గారి భావజాలం వ్యాప్తికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. తమను ఇట్టి కార్యక్రమం లో భాగస్వామ్యం చేసినందుకు నల్ల శ్యామ్ కు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో నేటి ముఖ్య అతిథి నేషనల్ ఉమెన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో ) ఫౌండర్, జాతీయ అధ్యక్షులు ఐలేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, నేషనల్ కన్వీనర్ సుద్దాల జల దీశ్వర్, పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు, అధ్యక్షులు సంజీవరాజ్, ఎడిటర్ మట్టిపూలు తక్కళ్ల దేవయ్య, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతుల కాంతారావు , కందుకూరి నారాయణ, జిల్లా అధ్యక్షులు బరిసే కళావేదిక పులి గోవర్ధన్, అక్కినపల్లి కాశీనాథం, మల్లికార్జున్, కంటె అంజయ్య,కాయితి శ్రీనివాస్,బొట్ల విజయ్ రతన్, బొల్లం ప్రభాకర్,నల్ల సురేష్, దాసరి లచ్చయ్య, పల్లె రవి,నర్ర రాజేందర్, బుయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్,,లక్కం ప్రసాద్, కండ్లయ్ హన్మంత్,దాసండ్ల కమలాకర్, సుంకర పెల్లి అశోక్, నేషనల్ ఉమెన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సంస్థ, జగిత్యాల జిల్లా జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి సంగెపు ముత్తు, జగిత్యాల జిల్లా మహిళా విభాగ అధ్యక్షులు పాత రాణి, గొల్లపల్లి మండల అధ్యక్షులు సాయినేని నరహరి, చొప్పదండి చంద్రయ్య, కొక్కుల ప్రభాకర్, శాతరపు పద్మ, వరికోట శైలజ, సాంబారి కళావతి, పాత మారుతీ, మహేందర్, రామ్ శంకర్, జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోప్పం చిన్నరెడ్డి, తునికి రాజేష్, అల్లే నరేష్, పాదం కొమురయ్య, సామళ్ళ ధర్మపురి, బొజ్జ ప్రకాష్, గాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# నానో యూరియా వాడడంవల్లఅధిక లాభాలు

ఉమ్మడి గండీడ్ మండల ఏవో నరేందర్ గండీడ్ ఆగస్టు 24 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం నానో యూరియా వాడడం వల్ల పంట అధిక దిగబడి ఉంటుంది అని ఏ వో నరేందర్, పి ఏ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు, సాధారణ యూరియా కంటే నానో యూరియా వాడడం వల్ల వ్యవసాయానికి సులభతరం చేసుకోండి అని రైతులకు సూచించారు. సాధారణ యూరియా యొక్క 45 కేజీల బస్తాకి బదులుగా నానో యూరియా 500 మి లీ సరిపోతుంది అని సూచించారు. సాధారణ యూరియా ఎకరాకు రెండు బస్తాలు అవసరమైతే నానో యూరియా 500 మి లీ సరిపోతుందని మరియు నానో యూరియా పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్ని భాగాలకు అంది సులభంగా చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో. పగిడియల్ గ్రామానికి చెందిన రైతు బంగారు కృష్ణయ్య, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు గాజుల కృష్ణయ్య,రాములు, లింగాయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు హనుమన్ పల్లి భాస్కర్ మరియు ఇతర రైతులు నేరుగా ముందుకు వచ్చి నానో యూరియాను కొనుగోలు చేశారు.



# మాజీ జెడ్పిటిసి కుమార్తె ఆరాధ్య పుట్టినరోజు వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 24 మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ అన్న గారి కూతురు ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా మహేష్ అన్న అభిమానులు ఘనంగా బంగారు తల్లి ఆరాధ్య పుట్టినరోజు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహేష్ అన్న అభిమానులు పీఎంజి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

–బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ కుత్బుల్లాపూర్ ఆగస్టు 24 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద ల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

వెంకటాపురం ఆగస్టు 25 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్:ములుగు జిల్లాలో వెంకటాపురం వాజేదు ఏటూరు నాగారం మంగపేట మండలాలలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ ఇసుక ర్యాంపుల నిర్వహణ వలన రోడ్లు గుంతలవ్వడంతోపాటు రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయి రవాణాదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలన్న, ఉద్యోగస్తులు ఆఫీసుకు వెళ్లాలన్న అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సు హాస్పిటల్కి వెళ్లాలన్న, లారీలు రోడ్లమీద నిలుపుదల చేయడంతో దారి లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇసుక లోడింగ్ కు రోజువారి పరిమితి లేకపోవడంతో వందలాది లారీలకు లోడింగ్ చలానాలు తీసుకొని రోడ్ల మీదికి రావడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది. రోడ్డు మీద ఇరువైపుల లారీలే నిలుపుదల చేయడంతో ప్రజా రవాణాకి అనేక ఆటంకాలు కలుగుతున్నాయి. ఇసుక కాంట్రాక్టర్లు లోడింగుకు వచ్చే లారీలకు పార్కింగ్ స్థలాలు కేటాయించక పోవటం వలన లారీలను ఎక్కడ పడితే అక్కడ ఆపివేస్తున్నారు. ఇసుక చంపింగ్ కూడా జాతీయ రహదారి, రాష్ట్ర రహదారి పక్కనే ఉండటం వలన లారీలలో లోడింగ్ కూడా రోడ్డు మీదనే పెట్టి లోడ్ చేస్తున్నారు. లారీలు అన్ని వరుసక్రమంలో రోడ్డు మీద నిలుపుదల చేస్తున్నారు. ఇలా చేయటం వలన వచ్చిపోయే లారీల వలన ప్రజా అవసరాలకు ఇబ్బంది. కనుక ఇకనుండైనా ఇసుక డంప్పింగ్ రోడ్డు పక్కన లేకుండా చూడాలి. ఇసుక కాంట్రాక్టర్లు పార్కింగ్ స్థలాలు ఏర్పాటుచేసుకోవాలి. రోడ్డు మీద ఇసుక లారీలు లేకుండా చర్యలు తీసుకోవాలి. పార్కింగ్ విషయంలో జిల్లా ఎస్పీ గారి ఆదేశాలను అమలుచ్చేయాలి... ప్రజలకు ఇబ్బంది లేకుంట చెర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

